జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 17, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

## రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై
# ప్రైవేట్ ట్రావెల్ బస్సు బీభత్సవం



- బస్సు అదుపుతప్పి డివైడర్ దాటి మరో వాహనాన్ని డీ
- 9 మందికి స్వల్ప గాయాలు
- ప్రైవేట్ ట్రావెల్ బస్సు టైరు పెరగడం వల్లే ఘటన

4లో..



## శామీర్ పేట్ పెద్ద చెరువులో
# నిమజ్జన వ్యర్థాలు

- పట్టింపులేని మున్సిపల్ అధికారులు - నీటిలో పేరుకుపోయిన వ్యర్థాలతో దుర్వాసన

శామీర్ పేట్, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి) తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేట పెద్ద చెరువులోని వ్యర్థాలు నిండి పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నా వాటిని తీసివేయడానికి మున్సిపల్ అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని పర్యాటకులు, మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇటీవల వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శామీర్ పేట మండలం చుట్టుపక్కల గ్రామాల ప్రజలే గాక నగరవాసులు పెద్ద ఎత్తున వచ్చి గణనాథులతో పాటు పూజా సామగ్రిని చెరువులో నిమజ్జనం చేశారు. అలాగే దుర్గామాత నవ రాత్రుల సందర్భంగా

వివరాలు 4లో..

## బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో
# నాకాబంది..



28 ద్విచక్రవాహనాలు,
1 ఆటో సీజ్..
చట్టవృద్ధ కార్యకలాపాలను నిరోధించడానికే నాకాబంది
అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాం
డిసిపి సురేష్ సురేష్ కుమార్, ఎసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహరాజు

వివరాలు 3లో..

## నీట్ లో సత్తా చాటిన
# ఎస్ఆర్ విద్యార్థులు



ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 68 మంది స్టూడెంట్స్
సత్తా చాటిన ఎస్ఆర్ విద్యాసంస్థలు
మెడికల్ సీట్లు సాధించిన హైదరాబాద్ ఎస్ఆర్ విద్యార్థులకు ఘనంగా సన్మానం
విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాదులు ఎస్ఆర్ లోనే సాధ్యం
ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి స్పష్టం

వివరాలు 2లో..

# ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా స్వీకార్ ఉపకార్‌లో ఆహార పంపిణీ కార్యక్రమం

### కరుణ, సమానత్వం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి : డీసీపీ రష్మి పెరుమల్







**సికింద్రాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న స్వీకార్ ఉపకార్ %-% అకాడమీ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్ లో ఆహార పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బొహ్రా కమ్యూనిటీకి చెందిన "టీమ్ ప్రాజెక్ట్ రైజ్" మరియు హైదరాబాద్ సిటీ నార్త్ జోన్ పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమానికి నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమల్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, నిర్వాహకుల సామాజిక సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో కరుణ, సమానత్వం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి. పోలీస్ విభాగం మరియు ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా రిహాబిలిటేషన్ అకాడమీ విద్యార్థులు పాల్గొని, నిర్వాహకులు పంపిణీ చేసిన ఆహారాన్ని స్వీకరించారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార భద్రత, ఆకలి నిర్మూలన, ఆహార వ్యర్థాలను తగ్గించడం, సుస్థిర వ్యవసాయం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా డీసీపీ రష్మి పెరుమల్ ఉద్ఘాటించారు. ఇలాంటి కార్యక్రమాలు పంచుకోవడం, పరస్పర సహకారం, సామాజిక ఏకత్వం అనే విలువలను ప్రోత్సహిస్తాయని ఆమె అన్నారు.

# నీట్ లో సత్తా చాటిన ఎస్ఆర్ విద్యార్థులు

**ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 68 మంది స్టూడెంట్స్**
**సత్తా చాటిన ఎస్ఆర్ విద్యాసంస్థలు**
**మెడికల్ సీట్లు సాధించిన హైదరాబాద్ ఎస్ఆర్ విద్యార్థులకు ఘనంగా సన్మానం**
**విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాదులు ఎస్ఆర్ లోనే సాధ్యం**
**ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి స్పష్టం**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** ఏకంగా హైదరాబాద్ క్యాంపస్ ల నుంచి 68 మంది విద్యార్థులు నీట్ లో సత్తా చాటారు. 2023-2025వ ఏడాదిలో రెగ్యూలర్ విద్యార్థులు 68 మంది ఎంబీబీఎస్ సీట్లను సాధించారు. నీట్ 2025 లో ఉత్తమ ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన హైదరాబాద్ విద్యార్థులను బుధవారం ఎస్ఆర్ కళాశాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ మల్లంపేట్ లోని ఎస్ఆర్ క్యాంపస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో 2023-25 విద్యాసంవత్సరంలో హైదరాబాద్ ఎస్ఆర్ కళాశాలల విభాగంలో రెగ్యులర్ ఇంటర్ తో పాటుగా నీట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 68 మంది ఎం. బి. బి. యస్ సీట్లు సాధించడంపై యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. వీరిని ప్రత్యేకంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, నీట్ కోఆర్డినేటర్ సుధాకర్, డి. జీ. యంలు భగవాన్ రెడ్డి, వాసుదేవరెడ్డి, కోర్డీన్ శ్రీనివాస్ అభినందించారు. ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్ఆర్ విద్యాసంస్థలు విద్యార్థులకు ఉన్నతమైన మార్గదర్శకం చూపించడంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బలమైన పునాదులను వేసిన చరిత్ర ఎస్ఆర్ విద్యాసంస్థలదని చెప్పారు. ఎస్ ఆర్ అంటే ఓ నమ్మకమే కాదు.. భవిష్యత్ కు భరోసా అని ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విధ్యార్థులు మరోసారి నిరూపించారని కొనియాడారు. నీట్ లో ఉన్నతమైన కోచింగ్ తో పాటు, సీనియర్ అధ్యాపకుల వివరణాత్మక బోధన, వారాంతపు పరీక్షలు, స్టడీ అవర్స్, విద్యార్థులకు సందేహాలు నివృత్తి చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్లే మంచి ర్యాంకులు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్స్, డీన్స్, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో రసాభాసు ఎంపీ ఈటల, ఎమ్మెల్యే గణేష్ బహిష్కరణ

**బోయిన్ పల్లి, అక్టోబర్ 16. (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు సమావేశం గురువారం రసాభాసగా మారింది. సమావేశంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌లు సమావేశాన్ని మధ్యలోనే బహిష్కరించారు. సర్క్యులర్ ఎజెండాలో ఉన్న ముఖ్య అంశంపై చర్చించకపోవడంపై ఇద్దరు ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటీవల ఎరుకల బస్తీలో పేద ప్రజలు నిర్మించుకుంటున్న ఇళ్లను నేలమట్టం చేసిన ఘటనను ప్రస్తావిస్తూ, "పేదల ఇళ్లను కూల్చివేయడం ఎంతవరకు సమంజసం?" అని ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. పేద ప్రజలకు న్యాయం చేయాల్సిన సమయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు ప్రాథమిక దశలోనే గుర్తించాల్సిన బాధ్యత రక్షణ శాఖ అధికారులదేనని గుర్తుచేశారు. "పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయం చేయడం తగదు" అని ఎంపీ ఈటెల విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై సీఈఓ మధుకర్ నాయక్ స్పందిస్తూ, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు బోర్డు సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులు మాత్రమే, వారికి ఓటు హక్కు ఉండదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వెళ్లారు. సమావేశం అనంతరం ఎంపీ ఈటెల మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను బోర్డు దృష్టికి తీసుకువస్తే తమపై ఈ విధంగా ప్రవర్తించడం తగదు. అధికారుల తీరుతో అసహనం కలిగింది. ప్రజల కోసం ప్రశ్నించేది మేము ప్రజాప్రతినిధులమే" అన్నారు. తనవైపు సీఈఓ మధుకర్ నాయక్ మాట్లాడుతూ, "తాను కేవలం కంటోన్మెంట్ చట్టంలోని నిబంధనలను మాత్రమే ప్రస్తావించాను. ప్రజాప్రతినిధులను అవమానపరిచే ఉద్దేశం లేదు" అని స్పష్టం చేశారు.



# అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ ఫేస్ -2లో సుమారు 30.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడంవల్ల అభివృద్ధి పనుల్లో కొంత ఆలస్యం జరుగుతుందని గడిచిన గత నాలుగున్నర సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్ ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా హయత్ నగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులతో హయత్ నగర్ డివిజన్ మరింత అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని వారు రామకృష్ణ నగర్ కాలనీ సభ్యులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు బొంగు రఘు గౌడ్, సద్గుణ రావు, మాజీ సర్పంచ్ దాసు గౌడ్, చంద్రయ్య గౌడ్, బొబ్బిలి శ్రీను, రాంరెడ్డి, మల్లయ్య గౌడ్, సైదచారి, శ్రీను, అశోక్, సంతోష్ రెడ్డి, అనిల్, రఘుమోహన్ రెడ్డి, రామలింగం గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** ప్రతినిధి కేశంపేట మండల కేంద్రంలో గురువారం అనారోగ్యంతో మృతి చెందిన వడ్ల చిన్న యాదయ్య చారి కుటుంబానికి కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ ఎల్ఐసి అడ్వైజర్. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మారం వెంకటయ్య, మంగలి శంకర్, గుండ్రాతి పాండు గౌడ్, రొయ్యల అంజయ్య, ఎద్మ హరికిషన్ రెడ్డి, తిమ్మగళ్ళ ఆంజనేయులు, యాదయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**మేడ్చల్, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** సమాహార హక్కు చట్టంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ తహసిల్దార్ భూపాల్ అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాల మేరకు అధికారులు సదస్సులను నిర్వహిస్తున్నారు. గురువారం మేడ్చల్ తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనో చౌదరి ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005 గురించి స్థానిక ప్రజలకు అవగాహన సదస్సును తహసిల్దార్ భూపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా పౌరులు వారికి కావాల్సిన సమాచారాన్ని దరఖాస్తు రూపంలో అడిగి తీసుకొవచ్చని తెలిపారు. కావాల్సిన అంశాలను దరఖాస్తులు పొందుపరిచి సంబంధిత అధికారుల నుండి సమాచారం పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ భూపాల్, డిప్యూటీ తహసిల్దార్ అనూష, టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ సొసైటీ అధ్యక్షుడు తలారి చందర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గుప్తా, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆజామ్, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక - అభిప్రాయాలు సేకరణ సమావేశానికి హాజరైన అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం ఎం ఎస్ పి కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు ఎం.పి రాబర్ట్ బ్రూస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల నుండి అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలియచేసారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరుకల భవన్ నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాం

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలై బలై కార్యక్రమానికి కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం ఆత్మగౌరవ భవనంలో మాధవరం కృష్ణారావు ని శాలువతో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరుకల కులస్తుల కోసం ఆత్మగౌరవ భవనం నిర్మించుకునేందుకు భూమిని కేటాయించడంతో పాటు భవన్ నిర్మాణానికి సహకారం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. అలై బలై వంటి కార్యక్రమాలతో అన్ని రంగాలవారినీ ఆహ్వానించి సత్కరించడం అభినందనీయమని మాధవరం కృష్ణారావు అన్నారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేసిన అధికారులు




**తలకొండపల్లి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని చుక్కాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న కృత్రిమ ఇసుక ఫిల్టర్లను రెవెన్యూ అధికారులు మరియు పోలీసుల అధికారుల ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. వ్యాపారులు ఇసుక ఫిల్టర్ల ద్వారా కృత్రిమ ఇసుకను తయారు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై ఎ.శ్రీకాంత్, ఆర్ఐ శ్రావణ్, పోలీస్ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో నాకాబంది..

**28 ద్విచక్రవాహనాలు, 1 ఆటో సీజ్..**

**చట్టవృద్ధ కార్యకలాపాలను నిరోధించడానికే నాకాబంది**

**అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాం**

**డిసిపి సురేష్ సురేష్ కుమార్, ఎసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహరాజు**



**బాలానగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మొహంతి, ఐపీస్ ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో బుధవారం రాత్రి నాకబంది నిర్వహించారు. బాలానగర్ డీసీపి సురేష్ కుమార్, ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో రాజు కలనిలోని దుర్గామాత గుడి రోడ్, గౌతమ్ నగర్ చౌరస్తా, నర్సాపూర్ చౌరస్తా, గూడెన్మెట్ చౌరస్తా ప్రాంతాలలో రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 2 గంటల వరకు



బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నాకబంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ ఆర్డర్, సిసీఎస్, ఎస్ఓటి, ఏఆర్, స్పెషల్ పార్టీ నుండి మొత్తం 85 మంది పోలీసులు 4 బృందాలుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాహనాలను తనిఖీ నిర్వహించి, మొత్తం 674 వాహనాలను తనిఖీ చేసి, వాహన యాజమానులు వాహనానికి సంబంధించిన సరైన పత్రాలతో పాటు, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు లేని 28 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజల భద్రతను నిర్ధారించడానికి, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి ఈ నాకాబందీ కార్యక్రమాన్ని చెప్పటినట్టు అన్నారు. ఈ నాకాబంది కార్యక్రమం ద్వారా పాత నేరస్తులను గుర్తించటం, మద్యం, మాదకద్రవ్యాలు, అక్రమ నగదు బదిలీ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచటం, అంతేకాక మాదకద్రవ్యాలు సేవించిన వారిని గుర్తించడం. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే తగిన చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక కార్యకర్తల మనోభీష్టం మేరకే ఏఐసిసి అబ్జర్వర్, కేంద్ర మాజీ మంత్రి సి.పి. జోషి...

**- సమావేశాలకు అధ్యక్షత వహించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్...**

**- కార్యకర్తలే పార్టీకి బలం ఏఐసిసి అబ్జర్వర్ సి.పి. జోషి..**



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 16. (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఎంపిక కోసం గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గంలో %ూ%-బ్లాక్, %దీ%-బ్లాక్ వారీగా సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అధ్యక్షత వహించారు. %ూ%-బ్లాక్ పరిధిలోని 2, 3, 4, 5 వార్డులు, మోండా (150) డివిజన్‌లకు చెందిన సమావేశం బాలంరాయిలోని లీ ప్యాలెస్ క్రౌన్ విల్లా గార్డెన్స్‌లో, అలాగే %దీ%-బ్లాక్ పరిధిలోని 1, 6, 7, 8 వార్డుల సమావేశం తిరుమలగిరిలోని జయలక్ష్మీ గార్డెన్స్‌లో జరిగింది. ఈ సమావేశాల్లో ఏఐసిసి పరిశీలకులు,



కేంద్ర మాజీ మంత్రి సి.పి. జోషి, టిపిసిసి పరిశీలకులు, నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీ దుద్దిళ్ళ శ్రీనివాస్ బాబు పాల్గొని నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏఐసిసి పరిశీలకుడు సి.పి. జోషి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, "ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ. సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలను చైతన్యవంతం చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ" అని పేర్కొన్నారు. ఎఐసిసి అగ్రనేతలు రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రజలతో మమేకమై, అందుబాటులో ఉండే వారిని పదవుల్లో నియమించాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానమని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక కూడా కార్యకర్తల ఆమోదం మేరకే జరుగుతుందని స్పష్టం చేశారు. అందువల్ల పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకుడిని సూచించాలని పరిశీలకులు కోరారు. ఈ అభిప్రాయ సేకరణ సమావేశంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్, %ూ%-బ్లాక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన డీసీపీ కోటి రెడ్డి

**- వాహనదారులు అన్ని నియమాలు పాటించాలి**

**- డిసిపి కోటిరెడ్డి**

**శామీర్ పేట్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి)** వాహనాల తనిఖీలకు ప్రతి ఒక్క వాహనదారులు సహకరించాలని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. గురువారం షామీర్పేట మండలం తుంకుంట మున్సిపాలిటీ దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద షామీర్పేట సిఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది విస్తృతంగా పెద్ద ఎత్తున వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను డిసిపి కోటిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ వాహనాలు నడిపే వారి హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. వాహనాలకు పెండింగ్ చాలాన్లను పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా, పత్రాలు లేని వాహన దారులకు చాలాన్లు విధించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దశరథ, ఏఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శామీర్ పేట్ పెద్ద చెరువులో నిమజ్జన వ్యర్థాలు

**- పట్టింపులేని మున్సిపల్ అధికారులు**

**- నీటిలో పేరుకుపోయిన వ్యర్థాలతో దుర్వాసన**



**శామీర్ పేట్, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేట పెద్ద చెరువులోని వ్యర్థాలు నిండి పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నా వాటిని తీసివేయడానికి మున్సిపల్ అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని పర్యాటకులు, మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇటీవల వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శామీర్ పేట మండలం చుట్టుపక్కల గ్రామాల ప్రజలే గాక నగరవాసులు పెద్ద ఎత్తున వచ్చి గణనాథులతో పాటు పూజా సామగ్రిని చెరువులో నిమజ్జనం చేశారు. అలాగే దుర్గామాత నవ రాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. అధికారులు నిమజ్జనం ఏర్పాట్లపై చూపిన శ్రద్ధ అనంతరం చూపట్లేదు. చెరువులో పేరుకుపోయిన గణేశ్ నిమజ్జన వ్యర్థాలుఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు శామీర్ పేట పెద్ద చెరువు నిండి జలకల సంతరించుకుంది. ఈ చెరువు రాజీవ్ రహదారికి అనుకొని ఉండడంతో రహదారిలో ప్రయాణించే ప్రయాణికులుకాసేపు ఆగి కుటుంబ సభ్యులతో సరదాగా గడపడానికి వస్తే చెరువు పరిసర ప్రాంతాలు దుర్వాసన వస్తుండడంతో పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పెద్దచెరువు పై దృష్టి సారించి చెరువులోని పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని ప్రజలు పర్యాటకులు కోరు తున్నారు.



# రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రైవేట్ ట్రావెల్ బస్సు బీభత్సవం

**- బస్సు అదుపుతప్పి డివైడర్ దాటి మరో వాహనాన్ని ఢీ**

**- 9 మందికి స్వల్పగాయాలు**

**- ప్రైవేట్ ట్రావెల్ బస్సు టైరు పెరగడం వల్లే ఘటన**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు టైరు అదుపుతప్పి ఔటర్ రింగ్ రోడ్డు పై బీభోత్సవం సృష్టించిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు పై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నాగపూర్ నుండి గచ్చిబౌలి మీదుగా శంషాబాద్ వైపు వెళుతుండగా హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్ వద్దకు రాగానే ఒక్కసారిగా ప్రైవేట్ (%ూ= 01 జీ% 0635) బస్సు ముందు టైరు పేలింది బస్సును కంట్రోల్ చేసేందుకు డ్రైవర్ ప్రయత్నించిన కంట్రోల్ కాకపోవడంతో దీంతో బస్సు డివైడర్ కు ఢీకొని శంషాబాద్ వైపు నుండి గచ్చిబౌలి వెళ్తున్న బొలెరో (%ూ 08 ఖూ% 2851) వాహనాన్ని ఢీ కొట్టింది. రెండు వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 9 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, ఈ ఘటనలో 9 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు రోడ్డు మధ్యలో రెండు వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది దెబ్బతిన్న వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు మీద నుండి ట్రాఫిక్ పోలీసులు తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కోళ్ల పెంపకాన్ని వ్యవస్థీకృత వ్యాపార సరళిలో అభివృద్ధి చేయాలని

**-పశు వైద్య కళాశాల శాస్త్రవేత్తలు**

**రాజేంద్రనగర్ లోని పి.వి.ఎన్ఆర్టిపివిలో రాజశ్రీ కోళ్లు పెంపకంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి అని అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయంలో కోళ్ల పరిశోధనా కేంద్రంలో రాజశ్రీ కోళ్లు పెంపకంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి అనే అంశంపైఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ కృష్ణదైద,డాక్టర్ అనిల్ పవన్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం. కిషన్ కుమార్ , కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. మధురీ హాజరై ఈ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది రైతులకు రాజశ్రీ కోళ్లు పెంపకం ద్వారా గుడ్లు, మాంసం ఉత్పత్తితో పాటు గ్రామీణ ఉపాధి అవకాశాల విస్తరణపై అవగాహన కల్పించారు. రైతులకు కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు, గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధిపై సూచనలు సలహాలు ఇచ్చారు. డాక్టర్ అనిల్ పవన్ ప్రధాన శాస్త్రవేత్త, గుడ్ల నాణ్యత మరియు రంగుల గుడ్ల ఉత్పత్తి లో దాన ప్రాముఖ్యతపై విశ్లేషణాత్మకంగా శిక్షణ ఇచ్చారు. డాక్టర్ రామకృష్ణ , అసోసియేట్ ప్రొఫెసర్ (అగ్రానమీ), పెరటికోళ్ల పెంపకం లో సంప్రదాయేతర దానా వినియోగంపై ప్రయోగాత్మక వివరాలు అందించి సందేహాల నివృత్తి చేశారు. డాక్టర్ వినయశ్రీ , అసోసియేట్ ప్రొఫెసర్, సాంప్రదాయ పద్ధతుల ద్వారా నాటు కోళ్లు పెంపకంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ కృష్ణ దైద , హెడ్ %ు%ప్రధాన శాస్త్రవేత్త(పిఆర్ఎస్) మాట్లాడుతూ, రైతులు ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ఉపయోగించి కోళ్ల పెంపకాన్నివ్యవస్థీకృత వ్యాపార సరళిలో అభివృద్ధి చేయాలని, దానివల్ల గ్రామీణ స్థాయిలో స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడతాయని సూచించారు.




# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

**- శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం**

**-శంషాబాద్ మండలం పాలమాకుల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం**

**- పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం,ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం అన్నారు. భావి భారత పౌరులైన విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడంతోపాటు వారిని ట్రాఫిక్ విధులలో భాగస్వామ్యం చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్,ఎస్.ఐ రమేష్ ధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ట్రాఫిక్ నియమాలైన ఎడమ చేతి వైపు నడవడం, హెల్మెట్ ధరించాలని, తల్లిదండ్రులను ప్రోత్సహించటం, త్రాగి వాహనాలు నడపొద్దని తల్లిదండ్రులకు చెప్పాలని, మైనర్లు వాహనాలు నడుపుద్దని తదితర అంశాలపై అవగాహన కల్పించి తదంతరం వారిని పాలమాకుల రోడ్డుపై విద్యార్థులకు ట్రాఫిక్ విధులపై అవగాహన కల్పిస్తూ వారితో ట్రాఫిక్ డ్యూటీ ఎలా ఆపాలి తర్వాత జీబ్రా క్రాసింగ్ మీద పాదాచార్యులు వెళ్తున్నప్పుడు వాహనాలు నిల్పటం అదేవిధంగా విహెచ్ఎఫ్ సెట్ వాడకం వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను పై ట్యాబ్ ద్వారా ఫోటో తీసి చలాన్ జనరేట్ చేయటం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిరేవుల బ్రిడ్జి వద్ద చెత్త, మట్టి కుప్పలు తొలగించాలి

**-నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి**

**నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డికి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోనిమంచిరేవుల బ్రిడ్జి వద్ద ఉన్న చెత్త, మట్టి కుప్పలు తొలగించాలని కోరుతూ నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డికి కలిసి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హిమాయత్ నగర్ జలాశయం ఉండడంతో గేట్లు ఒక్కసారిగా ఎత్తడం వల్ల పెద్ద ఎత్తున చెత్త మట్టి కుప్పలు వచ్చి మంచిరేవుల బ్రిడ్జి వద్ద నిలిచిపోయాయని వాటిని త్వరగా తొలగించాలన్నారు. బ్రిడ్జి వద్ద చెత్త, మట్టి కుప్పలు నిలిచిపోవడం వల్ల గేట్లు ఇప్పితే వరద నీరంతా బ్రిడ్జి పైకి చేరి రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని త్వరలోనే మంచిరేవుల బ్రిడ్జి వద్ద ఉన్న చెత్తకుప్పలు మట్టి కుప్పలను తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాలు, నాయకులు ముక్తార్, మల్లేష్, రవి యాదవ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలు కొరకు 18న జరిగే బంద్ ను జయప్రదం చెయ్యండి

### -బీసీ సంఘాల నాయకుల పిలుపు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)**ఈ నెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన 18 జరిగే రాష్ట్రవ్యాప్త బంధు పిలుపు మేరకు నేడు జగద్గిరిగుట్ట కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సన్నాక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షత వహించగా బీసీ సంఘాల నాయకులు పాల్గొని బీసీ రిజర్వేషన్లు అమలు కొరకు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని ఈ నెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ప్రాంతంలో కూడా బందును జయప్రదం చేయాలని ప్రజలను, స్థానిక వ్యాపారవేత్తలను కోరడం జరిగింది. అనేక సంవత్సరాలుగా అనేక బీసీ సంఘాలు కొట్లాడుతున్నప్పటికీ నేడు కాంగ్రెస్ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 9 అమలు చేయాలని గవర్నర్ వెంటనే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాలని లేనిపక్షంలో ఇక్కడ జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని కావున గవర్నర్ వెంటనే రాష్ట్రపతికి పంపించి ఆర్టికల్ 9 లో చేర్చి బీసీ బిల్లును ఆమోదింప చేసుకోవడానికి ఇప్పటికైనా బీసీలందరూ రాజకీయాలకతీతంగా ఒక్కటై 18న జరిగేటువంటి రాష్ట్రవ్యాప్త బంధనం జయప్రదం చేస్తే ఖచ్చితంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని కావున ఈ బంద్ ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు బీసీల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఉమా మహేష్, జిల్లా నాయకులు స్వామి, శ్రీనివాస్, బీసీ నాయకులు సాయికుమార్ పంతుల, నందగిరి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు పల్లె దత్తాత్రేయ, మాయకోటి ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రాష్ట్ర నాయకురాలు రజిత పటేల్, సదానంద్, జానకిరామ్, వేణుగోపాల్, యాదవ సంఘం అధ్యక్షుడు గండి రాజు యాదవ్, శ్రీనివాస్ చారి, కృష్ణ,రజక సంఘం నాయకుడు నరసింహులు,దళిత సంఘం నాయకులు కొమ్ము వెంకటేష్,దొరవి బాబు,ఏఐటీయూసీ నాయకులు హరినాథ్ రావు, సుంకి రెడ్డి, జంబు తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై కఠిన చెర్యలు తప్పవు అంటున్న ట్రాఫిక్ పోలీసులు..

### బోయినపల్లి లో పలు వాహనాలను సీజ్ చేస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జానకి రామ్..



**బోయినపల్లి, అక్టోబర్. 16. (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్నవారి పైన కఠిన చెర్యలు తప్పవు అని బోయినపల్లి టాఫిక్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ అన్నారు. నగర సీపీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నిబంధనల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు పెరగడాన్ని దృష్టిలో ఉంచుకుని. బోయినపల్లి లో ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. పలు ద్విచెక్ర వాహనాలు సీజ్ చేసారు. అదేవిధంగా డ్రవింగ్ లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడిపిస్తున్నవారిని కూడా పోలీసులు గుర్తించారు అంతేకాకుండా ద్విచెక్రవాహలు నడిపిస్తున్న పలువుబు మైనర్లను కూడా గుర్తించిన పోలీసులు వారి వాహనాలను సీజ్ చేసి కుటుంభం సభ్యులను పిలించి ఫైన్లు వేశారు , ఈక్రమం లో నంబర్ పెట్లు లేకుండా , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నవారికి చలానాలకు వేశారు. పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా నిరంతరం నిఘా ఉంచుతూ.. భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు తప్పవని వాహనదారులను జానకి రామయ్య హెచ్చరించారు. రోడ్లపై భద్రత పెంచేందుకు ఈ చర్యలు అవసరమన్నారు.కార్యక్రమం లో బోయినపల్లి ట్రాఫిక్ పోలీసులు , సిబంది తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారుల తనిఖీలు

### భారీగా బంగారం కడ్డీలు పట్టివేత
### 2.37 కోట్ల విలువ చేసే 1 కిలో 798 గ్రాముల బంగారం సీజ్
### ఒకరు అరెస్టు, కేసు నమోదు
### మెటాలిక్ డోర్ లాక్, పొద్దుతిరుగుడు విత్తనాలలో బంగారం పెట్టి అక్రమ రవాణా







**రాజేంద్రనగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విదేశాల నుంచి బంగారాన్ని అక్రమ రవాణా చేస్తున్నారన్న పక్క సమాచారంతో గురువారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు కాపుగాసి కువైట్ నుండి షార్జా మీదుగా శంషాబాద్ విమానాశ్రయాన్ని చేరుకున్న ఎయిర్ అరేబియా (%+%9-467) విమానంలో వచ్చిన ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నగా ఓ ప్రయాణికుడిపై అనుమానం వచ్చి అతని అదుపులోకి తీసుకొని అతని లగేజ్ ని స్కానింగ్ చేసి తనకి నిర్వహించారు. అతని లగేజీలో బంగారం ఉన్నట్లు డిఆర్ఐ అధికారులు గుర్తించారు. లగేజ్ బ్యాగులు తనిఖీలు నిర్వహించగా అందులో మెటాలిక్ డోర్ లాక్ లో, పొద్దు తిరుగుడు విత్తనాలలో బంగారాన్ని దాచిపెట్టినట్లు గుర్తించి, మెటాలిక్ డోర్ లాక్ ను, పుట్టు తిరుగుడు విత్తనాల ప్యాకెట్ ను విప్పగా అందులో బంగారం కడ్డీలు బయటపడ్డాయి. ప్రయాణికుడి నుండి 2. 37 కోట్ల విలువ చేసే 24 క్యారెట్ల 1 కిలో 798 గ్రాముల బంగార కడ్డీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఆర్ఐ అధికారులు తెలిపారు.

# అన్యాయం జరిగిన కార్మిక డ్రైవర్ కి న్యాయం చేసిన

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)** మేడ్చల్ నియోజకవర్గం కలకల్ ఇండస్ట్రీ ఏరియాలో "ఎంపిఎల్ స్టీల్" కంపెనీ లో బాచి అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో క్రేన్ డ్రైవర్ గా పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ఎంపిఎల్ స్టీల్ కంపెనీ లో పనిచేస్తున్న డ్రైవర్ బాచి మానేయడం జరిగింది...బాచి అనే డ్రైవర్ కి ఆగస్టు నెల వేతనం, 24000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా బాచి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు, అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన డ్రైవర్ బాచి కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "యంపిఎల్ స్టీల్ కంపెనీ" వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఆగస్టు నెల వేత్తనం మొత్తం 24000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు డ్రైవర్ బాచి మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ సమావేశంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)** ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశానుసారం జిల్లా అధ్యక్ష పదవి నియామకానికై ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశంలో భాగంగా నియోజకవర్గానికి విచ్చేసిన ఖానాపూర్ మాజీ శాసన సభ్యురాలు, ఏఐసీసీ జిల్లా అధ్యక్ష నియామక అబ్జర్వర్ అంజలి నింబాల్కర్ , టీపీసీసీ జిల్లా అధ్యక్ష నియామక అబ్జర్వర్ సింగాపురం ఇందిరా మరియు జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ, నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోయే నాయకుడ్ని ఎన్నుకోవాలని అలాగే బూత్, డివిజన్, బ్లాక్ మరియు నియోజకవర్గపు నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, న్ స్ యూ ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కేస్తారా.....?

**-అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా పోరాడుతాం**

**-మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి**



**శామీర్ పేట్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మండల పరిషత్ కు మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తుంగలో తొక్కి రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరోచోట ఉన్న నూతన భవనాన్ని సంబందిత అధికారులు ఎలా ప్రారంభిస్తారని మేడ్చల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. గురువారం శామీర్ పేట ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ........స్టాంప్, రిజిస్ట్రేషన్ కమిషనర్, (ఇన్సెక్టర్ ఆఫ్ జనరల్ లిజిస్ట్రేషన్), స్టాంప్స్ శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు, రిజిస్ట్రేషన్ స్టాప్ల శాఖ జాయింట్ ఐటి మధుసూదన్ రెడ్డి, జిల్లా రిజిస్టార్ అధికారి అశోక్ లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఓలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు నూతన రిజిస్ట్రార్ భవనాన్ని ప్రారంభించారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతు అనుమతులు లేని సబ్ రిజిస్ట్రార్ భవనం ప్రారంభించారని వీరందరిపై ఆర్టిఐలో వ్యక్తిగతంగా పిర్యాదు చేశానని చెప్పారు. ఐఎఎస్ లు అయి ఉండి కూడ చదువు రాని వారిలాగా వ్యవహాలిస్తు కొందరి ప్రయివేటు వ్యక్తులతో కుమ్మక్కై డబ్బులు దండుకుని ప్రజలకు అందుబాటులో లేని, అసౌకర్యంగా ఉన్న భవనానికి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మండల పరిషత్ కార్యాలయానికి తరలించాలని డిమాండ్ చేశారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబందించిన ముగ్గురు అధికారులపై లోకాయుక్త విజిలెన్స్, ఆర్టిఐలలో ఫిర్యాదు చేస్తానని, చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా పోరాడుతామనీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్,ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బిల్లును రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చాలి

**- టిజెఎస్ జిల్లా జనరల్ సెక్రటరీ సామ నిరంజన్**

**- తహసిల్దార్ అయ్యప్పకు వినతి అందజేత**

**- పార్లమెంటులో చట్టం చేయడంలో కేంద్రం నిర్లక్ష్యం**



**యాచారం, అక్టోబర్ 16బీ(ప్రజాజ్యోతి):** బీసీల 42 శాతం రిజర్వేషన్ల విషయం కేంద్ర ప్రభుత్వానికి విన్నవించేలా చూడాలని కోరుతూ టిజెఎస్ జిల్లా జనరల్ సెక్రటరీ సామ నిరంజన్ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అయ్యప్పను కలసి వినతి అందజేశారు. అనంతరం నిరంజన్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా రంగంలో, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చేలా చూడాలని విన్నవించారు. బీసీల రిజర్వేషన్లను పెంచాలని ఏళ్లుగా జరిగే ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా పరిగణనలోకి తీసుకుందన్నారు. సమగ్ర కుల గణన అనంతరం, రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదించాయని అనంతరం రాష్ట్ర ప్రభుత్వం బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. ఇప్పటివరకు బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో చట్టం చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తత్ఫలితంగా బీసీలకు అన్ని అవకాశాల్లో నష్టం వాటిల్లుతుందన్నారు. బిల్లును తక్షణమే రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యంగ రక్షణ కల్పించి ఆచరణలోకి తెచ్చేలా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. మాజీ సర్పంచ్ దూస రమేష్ ఇతరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

# యండబ్ల్యు, ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డి కిషన్ ఎన్నిక

**- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తాను**

**- ఉపాధ్యక్ష ఎన్నికకై మహాసభ ప్రతినిధులకు ధన్యవాదాలు**



**యాచారం, అక్టోబర్ 16బీ(ప్రజాజ్యోతి):** ఏళ్లుగా కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న తనను యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మహాసభ ప్రతినిధులందరికీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డి. కిషన్ ధన్యవాదాలు తెలిపారు. తుర్కయంజాల్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల్లో ప్రతినిధుల ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డి కిషన్ ఎన్నికతోపాటు రాష్ట్ర నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడారు. భవిష్యత్తులో కార్మిక సమస్యలపై మరింత బాధ్యతగా, అలుపెరగని పోరాటాలకు, ఉద్యమాలకు శ్రీకారం చూడతానన్నారు. నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతానన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26 వేల అమలుకై జిల్లాలో ఉన్న మున్సిపల్ కార్మికులందరినీ సంఘటితం చేసి పోరాటాలను ఉధృతం చేస్తానన్నారు. ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు.

# కాంపౌండ్ వాల్ ధ్వంసం గేటు చోరీ కేసులో నిందితులకు జరిమానా

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)** కాంపౌండ్ వాల్ ధ్వంసం చేయడంతో పాటు,గేట్ దొంగిలించిన సంఘటనలో హయత్ నగర్ 7వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితులకు జరిమానా విధించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వ-నస్థలి పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ మీడియాకు వెల్లడించారు. వనస్థలిపురం హిల్స్ కాలనీకి చెందిన గంగం శివకుమార్ అనే వ్యక్తి 2016 జూలై 24న వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నాలుగు నెలల క్రితం సబేబానగర్ లోని ప్లాట్ నెంబర్ 53 లో సైట్ నెంబర్ 67 వద్ద కాంపౌండ్ వాల్ నిర్మించుకొని గేట్ అమర్చుకోవడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. 23/7/2016న నాలుగు గంటల సమయంలో వి. పెంటయ్య, వి. లక్ష్మయ్య, వి. కృష్ణ, వి. విష్ణు అనే వ్యక్తులు తన ప్లాట్ లోకి చొరబడి తాను నిర్మించుకున్న కాంపౌండ్ వాల్లను ధ్వంసం చేయడమే కాకుండా గేటును దొంగించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో హయత్ నగర్ ఏడవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పరిణా బేగం నిందితులకు ఒక్కొక్కరికి 7500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య కుమార్ పాల్గొన్నారు.



# హకీంపేట్ ఆర్ టి సి డిపో నూతన మేనేజర్ గా సరితా దేవి



**శామీర్ పేట్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి)** హకీంపేట్ టిఎస్ఆర్టిసి డిపో నూతన మేనేజర్ గా గురువారం సరితా దేవి బాధ్యతలు స్వీకరించారు. డిపో మేనేజర్ గతం లో విధులు నిర్వహించిన భవభూతి సిద్దిపేట డిపో కి బదిలీ కాగా ఆయన స్థానంలో బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలు నిర్వహించిన సరితా దేవి హకీంపేట్ డిపో బదిలీ అయ్యారు. ఆమెకు డిపో నాయకులు,విలేజ్ బస్ ఆఫీసర్ గోపు శ్రీనివాస పటేల్, పవన్ కుమార్ యాదవ్ తోటి ఉద్యోగులు అందరూ ఘనంగా స్వాగతం పలికారు. హకీంపేట్ డిపో కి తొలి మహిళా డిపో మేనేజర్ గా సంతోషంగా ఉంది అని అదేవిధంగా డిపో పరిధిలో ఉన్న అందరి ప్రయాణికుల సూచనలు సలహాలు తీసుకుంటూ డిపోను అగ్రస్థానంలో నిలబెట్టుతానని ఉద్యోగుల సంక్షేమం కూడా చూస్తానని ఆమె తెలపడం జరిగింది డిపోలో ప్రతిరోజు అన్ని బస్సు సర్వీసులు పూర్తిగా నడపాలని సమయపాలన పాటించాలని ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉద్యోగస్తులను కోరారు ఈ కార్యక్రమంలో మెకానికల్ సూపర్వైజర్ రామ్మోహన్, శంకర్, చంటి, రాజేందర్, రమేష్, శ్రీశైలం, శ్రీలత, పుష్పలత, తులసి రామ్, మిగిలిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతమ్ గౌడ్ జన్మదిన వేడుకలు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** హఫీజ్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గౌతమ్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హైదర్నగర్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్ చందనగర్ డివిజన్ మంజుల రఘునాథ్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని వికలాంగులకు వీల్ చైర్ మరియు ఆశా వర్కర్లకు అంగన్వాడి టీచర్లకు ఆయమ్మలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ వేడుకల్లో కాలనీవాసులు యూత్ అసోసియేషన్ గ్రామస్తులు బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని గౌతమ్ కి గజమాలతో శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ఎఫ్ఎపీ ఇండియన్ ఓపెన్ పాడెల్ టోర్నమెంట్లో స్పెయిన్ హవా




**జూబ్లీహిల్స్, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఎస్ఐపీ సిల్వర్ రాధా టీఎంటీ ఇండియన్ ఓపెన్ పాడెల్ టోర్నమెంట్లో స్పెయిన్ క్రీడాకారులు మహిళల, పురుషుల విభాగాల్లో టైటిల్స్ గెలిచి సత్తా చాటారు. మహిళల విభాగంలో లూసియా మాన్సి లో అలార్జా లూసియా లుజాన్ రోడ్రిగ్జా జోడీ, పురుషుల విభాగంలో జి. ఫిగెరోలా శాంటియాగో ఆర్. బెల్మాంట్ పాస్టర్ ద్వయం విజేతలుగా నిలిచాయి. రెండో సీడ్ ఎం. కోయెక్- వి. కుర్జ్బ్ అద్భుత విజయం సాధించారు. ఇక, పురుషుల ఫైనల్ కూడా స్పెయిన్ క్రీడాకారుల మధ్యే జరగడం విశేషం. నాలుగో సీడ్ జి. ఫిగెరోలా శాంటియాగో-ఆర్. బెల్మాంట్ పాస్టర్ 6-3, 7-5తో వరుస సెట్లలో తమతోటి క్రీడాకారులు ఆరోసీడ్స్ ఎం. మెలేరో బెర్నాల్- ఎన్. జురితాపై విజయంసాధించారు.

# విడిపోయినపిల్లలకోసండివి'స్ఫౌండేషన్

### - వర్ణం చైల్డ్ డెవలప్మెంట్ లోగో ఆవిష్కరణ




**సోమాజిగూడ, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) :** డివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్ తన అభివృద్ధి ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం తన ప్రయాణంలో కొత్తకార్యాలయాన్ని ప్రారంభించడం, సరికొత్త లోగోను ఆవిష్కరించడం "వర్ణం చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్"ను పునఃప్రారంభించడం ద్వారా సంస్థ తన సమగ్రత, సంరక్షణ, శిశు అభివృద్ధిలో ఉన్నత ప్రమాణాల పట్ల ఉన్న అంకితభావాన్ని మరింత బలపరిచిందని పేర్కొన్నారు. లాబొరేటరీస్ లిమిటెడ్ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించి గత దశాబ్ద కాలంలో ఫౌండేషన్ చేసిన సేవలను డివీస్ ఛైర్మన్ డా. మురళి డివీ ప్రశంసించారు.


# ఓ.ఆర్.ఆర్ వాటర్ ఫాల్స్ వంతెన దగ్గర రోడ్డు ప్రమాదం

### - ఒకరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)** గూడ్స్ క్యారియర్ వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం ఫలితంగా ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం బోర్ వెల్ వాహనం(%టూ12ఖజ%7847) పెద్ద అంబర్పేట్ గ్యారేజ్ నుండి జల్ పల్లి వైపు ఔటర్ రింగ్ రోడ్ పై వెళుతుండగా ఎగ్జిట్ నెంబర్ 11 లోకి ప్రవేశించినప్పుడు ఓ ఆర్ ఆర్ వాటర్ ఫాల్స్ వంతెన దగ్గర 7:30 గంటల సమయంలో బోర్వెల్ వాహనం ముందు కుడి వైపు పగిలిపోయింది. ఈ క్రమంలో మరో ఆటో ట్రాలీ (%టూ13ఖణ%2024)లో మరో టైరును తీసుకువచ్చి బిగించేందుకు బోర్ వెల్ వాహనం వెనుక వైపు నిలపడం జరిగింది. రాత్రి 11:30 గంటల సమయంలో టైరు మారుస్తున్న క్రమంలో ఘట్కేసర్ నుండి బొంగులూరు వైపు వెళ్తున్న గూడ్స్ క్యారియర్ వాహనం(%టూ39ఖజ%6805) అతి వేగంగా నిర్లక్ష్యంగా దూసుకు వచ్చి బలంగా ఢీ కొట్టింది. ఫలితంగా బోర్వెల్ కార్మికుడు మడకం దేవా తలకు తీవ్ర గాయాలై ఘటన స్థలంలోని ప్రాణాలు విడిచాడు. సయ్యద్ ముజుతాబా అనే మరో వ్యక్తి కుడి మోకాలు కింద లోపలి భాగంలో గాయాలు కాగా హయత్ నగర్ లోని నీలాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బోర్వెల్ సూపర్వైజర్ సయ్యద్ ఫజల్ తలకు పక్కటెముటులకు గాయాలు కాగా, ఒక కాలు ఒక చేయి విరిగిపోయాయి, చికిత్స నిమిత్తం అతడిని సంతోష్ నగర్ లోని ఓవైసీ ఆసుపత్రికి తరలించారు. సయ్యద్ ముస్తాబా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పి. మాధవ రావు తెలిపారు.

# అయ్యప్పస్వాములకు అన్నదానం పుణ్యకార్యం

### - అయ్యప్పస్వాములకు భిక్షఏర్పాటు చేసిన మల్కారి బుచ్చిరెడ్డి, నరసింహ రెడ్డి



**చేవెళ్ల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామ ు లకు అన్నదానం పుణ్యకార్యమని మాల్గారి బుచ్చిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. అయ య్యప్ప స్వామి మహా పాద యాత్ర శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప సన్నిధి వరకు బయల్దేరిన అయ్యప్ప స్వాములు గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చేరుకున్నారు. అయ్యప్ప స్వాములకు పలుగుట్ట గ్రామానికి చెందిన మల్గారి బుచ్చిరెడ్డి నరసింహారెడ్డి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా శ్రీనివాసులు గురుస్వామి మాట్లాడుతూ.. అన్నదనాన్ని మించిన దానం లేదని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమం విధివిగా పాల్గొనాలని ఎక్కడ అవకాశం వస్తే అక్కడ అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని మన కర్మణి స్వీకరించిన వాళ్ళు పంచుకుంటారని గురుస్వామి చెప్పారు. ఈ సందర్భంగా మల్గారి బుచ్చిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ... అయ్యప్ప స్వాములకు అన్నదానం పుణ్యకార్యం అని అన్నారు. 40 రోజులు నియ ౦మ, నిష్టలతో అయ్యప్ప మాల ధరించి నిత్యం పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు ఒక రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నా రు. ఈ కార్యక్రమంలో కందవాడ వెంకటేష్ గురు స్వామి ఊరెళ్ళ రాంప్రసాద్ స్వామి, పెద్ద మంగళారం శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి శ్రీకాంత్ స్వామి మల్లేష్ స్వామి శివకుమార్ స్వామి షాద్నగర్ శివస్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో నిబంధనలు...

# ఉల్లంఘిస్తూ క్రాకర్స్ దుకాణాలు

### ఇండ్ల మధ్యలో టపాకాయల దుకాణం
### ప్రజల్లో ఆందోళన
### అనుమతులు లేని టపాకాయల దుకాణం
### సీజ్ చేయండి ప్రజలు డిమాండ్





**సికింద్రాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో క్రాకర్స్ దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రతీ సంవత్సరం దీపావళి సీజన్‌లో పటాకుల విక్రయం పెరిగిపోతుంది. ప్రజల ఉత్సాహం జరుపుకున్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న ఈ క్రాకర్స్ దుకాణాలు భద్రతా సమస్యలకు దారి తీసే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఫైర్ సేఫ్టీ, లా అండ్ ఆర్డర్ పోలీసు యంత్రాంగం నిబంధన ప్రకారం పటాకుల దుకాణాలు కచ్చితంగా ఖాళీ మైదానాల్లో, ఇళ్లకు, వాణిజ్య భవనాలకు దూరంగా ఏర్పాటు చేయాలిసి ఉంటుంది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనలు అమల్లోకి తెచ్చారు. అయితే ఈ నియమాలను విస్మరించి కొంత మంది వ్యాపారులు తమకు ఉన్న షాపుల ముందు ఖాళీ ప్రదేశాల్లోనే క్రాకర్స్ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. నామాలగుండు ప్రధాన రహదారి పై భారీ ఎత్తున పటాకుల దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ దుకాణాల చుట్టూ నివాస గృహాలు, చిన్న చిన్న షాపులు ఉండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఇంత పెద్ద ఎత్తున పటాకులు నిల్వ ఉంచడం, విక్రయం జరపడం ప్రమాదకరం. ఎప్పుడైనా చిన్న అగ్ని ప్రమాదం జరిగితే పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణదారులు నిబంధనలను పట్టించుకోకుండా లాభాల కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు నామాలగుండు ప్రాంత ప్రజలు ఫైర్ సేఫ్టీ అధికారులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు తక్షణమే స్పందించి ఈ అనధికారిక క్రాకర్స్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇళ్ల మధ్యలో పటాకుల దుకాణాలు పెట్టడం చాలా ప్రమాదకరం. చిన్న చిన్న పిల్లలు ఆడుకునే వీధుల్లోనే



పటాకులు అమ్మడం సరైనది కాదు అని ఒక స్థానిక మహిళ తెలిపారు. ఇక అధికారులు మాత్రం దీపావళి సీజన్‌లో పటాకుల వ్యాపారాలపై ప్రత్యేక నిఘా ఉంచామని చెబుతున్నారు. స్థానికుడు గణేష్ చారి మాట్లాడుతూ భౌతికంగా ఆ ప్రాంతాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దుకాణాలను మూసివేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. దీపావళి పండుగలో సంతోషం పంచుకోవడమే లక్ష్యం కావాలి గాని నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగేలా వాతావరణం సృష్టించడం సమాజానికి ప్రమాదకరం అని ప్రజలు అని తెలిపారు.

– ప్రజా జ్యోతి వార్తా ప్రత్యేకం

# ఘనంగా ప్రారంభమైన అతిన రీగల్ వీవ్స్ స్టోర్ ఓపెనింగ్



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 16(ఆంధ్రప్రభ) :** అతీన రీగల్ వీవ్స్ స్టోర్ ప్రారంభించడం ఆనందంగా ఉం దని గాయని సునీత ఉపద్రష్ట అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 66లో అతిన రీగల్ వీవ్స్ స్టోర్ ప్రారంభంజూబ్లీహిల్స్ లో గాయని సునీత ఉపద్రష్ట చేతుల మీదుగా స్టోర్ ప్రారంభం. ఈ సందర్భంగా సునీత ఉపదృష్ట మాట్లాడుతూ.. అతిన స్టోరన్ను ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందని, ఈ స్టోర్ సిల్క్ మార్క్ సర్టిఫికెట్ రావటం నిజంగా గొప్ప విషయమ ని, ఇక్కడ నిజంగా ఇంత మంచి కలెక్షన్స్ చూస్తుంటే ప్రతి శారీ కొనాలి అనిపిస్తుందని, చాలా క్వాలిటీతో ఉన్నాయని, యూనిక్ కలెక్షన్స్ ఉన్నాయని పేర్కొ న్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ బనారసీ, భాందీని కలిపి చేయటం కొత్తగా ఉంది థ్రెడ్‌వర్క్ చేయటం ఇంకా బాగుందన్నారు. కాంబి నేషన్స్ శారీ ఇక్కడ లభిం చటం గొప్ప విషయ మన్నా రు. అతీన రీగల్ వీవ్స్ నిర్వాహకులు ఈ సందర్భంగా అనిత, లహరికా, మనశ్వని రెండు తెలుగు రాష్ట్రాల ప్ర జలకు ప్యూర్ పట్టు చీరలు అందించాలనే లక్ష్యంతో ప్రతిఇంట్లో మా చీరలు ఉండాల న్నారు. అన్ని రకాల కలె క్షన్స్ ఎప్పటికప్పుడు మేము కొత్త డిజైన్స్ చేయించట 0, ప్రత్యేకంగా మా స్టోర్లో బ్రైడల్ కలెక్షన్స్ అందు బాటులో ఉన్నాయి. ఒక యూనిక్ స్టోర్ని ఏర్పాటు చేశామని, స్టోర్ ఓ పెనింగ్ సందర్భంగా కస్టమర్ల కోసం ప్రత్యేకమైన ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. కస్టమర్లు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**మొయినాబాద్, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):** గేదె జాతి, గోజాతి పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి సోకకుండా 88 పశువులకు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు గురువారం వేశారు. ఈ కార్యక్రమాన్ని టెక్నికల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలో అమ్డాపూర్ గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఎలా జరుగుతోంది అనే విషయాన్ని పరిశీలించారు. అక్కడి పాడి రైతులతో మాట్లాడి పశువైద్యం అందుతున్న విధివిధానాల పట్ల ఎంక్వయిరీ చేశారు. రాబోయే రోజుల్లో చేయబోయే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పట్ల పశువైద్య సిబ్బందికి అసిస్టెంట్ డైరెక్టర్ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దేవి రెడ్డి, ఓస్ రవి, శ్రీనివాస్, పాడి రైతులు పాల్గొన్నారు.



## శ్రీ తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు

**బోయిన్ పల్లి,అక్టోబర్ 16. (ప్రజజ్యోతి):** సికింద్రాబాద్ తాడ్ బంద్ శ్రీ తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.నరేందర్ , దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అండాలు, బోయినపల్లి పోలీస్ డిపార్ట్ మెంటు వారి పర్యవేక్షణలో సీసీ కెమెరాల మధ్యలో దేవస్థానం హుండీలు లెక్కింపు చేసారు. ఇందులో నోట్ల రూపేణ 15,06,653.00 రూపాయలు, నాణెములు రూపంలో 1,13,703.00లు అనగా మొత్తం 16,20,356.00 రూపాయలు వచ్చినవి విదేశి కరెన్సీ రూపంలో 4 యు.ఎస్ డాలర్స్ వచ్చినవి అని ఆలయ ఈవో నరేందర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన అర్చకులు, సిబ్బంది భక్తులు, దాతలు ఈ హుండీ లెక్కింపులో పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

### ప్రజాసామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ

### తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం ప్రక్రియను పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్సర్వర్ డా. అంజలి నింబాల్కర్, టీపీసీసీ అబ్సర్వర్ సింగాపురం ఇందిరా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు మారు పేరుగా నిలవాలని పిలుపునిచ్చారు. జాతీయ కాంగ్రెస్ విధానాల మేరకు పార్టీలో కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను నేరవేర్చేలా కృషి చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు కందడి శివా రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా స్వీకార్ ఉపకార్‌లో ఆహార పంపిణీ కార్యక్రమం

### కరుణ, సమానత్వం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి డీసీపీ రష్మి పెరుమల్

**సికింద్రాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న స్వీకార్ ఉపకార్ %-% అకాడమీ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్ లో ఆహార పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బొహ్రా కమ్యూనిటీకి చెందిన "టీమ్ ప్రాజెక్ట్ రైజ్" మరియు హైదరాబాద్ సిటీ నార్త్ జోన్ పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమానికి నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమల్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, నిర్వాహకుల సామాజిక సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో కరుణ, సమానత్వం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి. పోలీస్ విభాగం మరియు

# కోట్లాది మంది చందాదారుల జీవన సౌలభ్యం

### - ఈపీఎఫ్ఓ సంస్కరణల ప్రయోజనాలను తెలియజేసిన కార్మిక - ఉపాధి మంత్రిత్వ శాఖ




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** వేగవంతమైన, సరళమైన, మరింత పారదర్శక పీఎఫ్ ఉపసంహరణల కోసం పదమూడు సంక్లిష్ట నిబంధనలను మూడు వర్గాలుగా విభజించిన ఈపీఎఫ్ఓ సంస్కరణలు,ఉపసంహరణ అర్హత కోసం కావాల్సిన ఉద్యోగ వ్యవధి ఏడు నుంచి ఒక సంవత్సరానికి తగ్గింపు అర్హత కలిగిన మొత్తంలో 75 శాతాన్ని ఇప్పుడు ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉపసంహరించుకునే వీలు ప్రత్యేక పరిస్థితుల్లో పూర్తి ఉపసంహరణకు అనుమతి పీఎఫ్‌ను కొనసాగించేలా ప్రోత్సహించేందుకు, భవిష్యత్తులో పింఛను ప్రయోజనాలను పొందేందుకు ఈపీఎస్ ఉపసంహరణ నియమాల సవరణ.ఇది ఉపసంహరణ నియమాలు,అర్హత నిబంధనలు, సభ్యుల భవిష్య నిధి మొత్తాన్ని ఉపసంహరించుకోవటానికి సంబంధించిన వాస్తవాలను వక్రీకరిస్తోంది. ఈపీఎఫ్ చందాదారులలో గందరగోళాన్ని సృష్టించిన ఈ పోస్ట్‌లో చెప్పిన విషయాలు వాస్తవాలకు అతీతంగా ఉండటంతో పాటు పూర్తిగా తప్పుదారి పట్టించేవని ఈపీఎఫ్ఓ స్పష్టం చేసింది. వ్యవస్థీకృత రంగంలోని లక్షలాది మంది కార్మికులకు దీర్ఘకాలిక సామాజిక భద్రతనివ్వటంలో ఈపీఎఫ్ఓ కీలక పాత్ర పోషిస్తోంది. సీబీటీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్) ఇటీవల తీసుకున్న నిర్ణయం.. పదవీ విరమణ సమయంలో సముచిత మొత్తాన్ని ఇవ్వటంతో పాటు వివిధ అవసరాలకు ఉదార విధానంలో సరళీకృత ఉపసంహరణలు అందించటం అనే రెండింటి మధ్య సమతుల్యతను పాటించింది. ఇది సభ్యులకు జీవన సౌలభ్యాన్ని కూడా అందించనుంది. యజమాన్య, ఉద్యోగి ప్రతినిధులతో కూడిన త్రైపాక్షిక కమిటీ అయిన ఈపీఎఫ్ఓ ఫైనాన్స్- ఆడిట్ కమిటీ ఈ మార్పులను సిఫార్సు చేసింది. ఈ మార్పులను ఉద్యోగి, యాజమాన్య, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన సీబీటీ ఆమోదించింది. ఇలా భాగస్వాములందరితో విస్తృతమైన సంప్రదింపులు చేసిన తర్వాతనే ఈపీఎఫ్ఓ సవరణలు చేపట్టింది.గతంలో కనీస ఉద్యోగ వ్యవధికి సంబంధించిన విషయంలో సంక్లిష్టత ఉండేది. దీనివల్ల క్లెయిమ్‌లు తిరస్కరణకు గురవటం కానీ ఆలస్యమవటం కానీ అయ్యేది. పాక్షిక ఉపసంహరణలకు సంబంధించిన చాలా నిబంధనల వల్ల సభ్యులు గందరగోళానికి గురయ్యేవారు. వీటివల్ల ఉపసంహరణ క్లెయిమ్‌లు కూడా తరచుగా తిరస్కరణ అయ్యేవి. గతంలో ఉన్న 13 రకాల పాక్షిక ఉపసంహరణ నిబంధనలను ఇప్పుడు ఒకే ఏకీకృత సరళమైన నిబంధన కిందకు తీసుకొచ్చారు. నిబంధనల సరళీకరణకు ముందు పీఎఫ్ చందాదారుడు 50 నుంచి 100 శాతం వరకు ఉపసంహరించుకునే వీలు ఉండేది. అయితే దీనికి ఉద్యోగి వాటా, వడ్డీని మాత్రమే పరిగణినలోకి తీసుకునేవారు. ఇప్పుడు ఉపసంహరించుకోదగిన మొత్తంలో ఉద్యోగి వాటా, వడ్డీతో పాటు యజమాని వాటాను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఇప్పుడు ఉపసంహరించుకునేందు అర్హత ఉన్న 75 శాతం నిధులను చూసుకుంటే గత నిబంధనల ప్రకారం వచ్చే మొత్తం కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. ఇంతకుముందు ఉపసంహరణకు ఉండాల్సిన ఉద్యోగ వ్యవధి ఏడు సంవత్సరాల వరకు ఉండేది. ఇందులో కూడా వివిధ రకాలు ఉన్నాయి. ఇప్పుడు అన్ని రకాల ఉపసంహరణలకు ఏకరీతిలో 12 నెలలు ఉద్యోగ వ్యవధిని నిర్ణయించారు. ఇది ఈపీఎఫ్ఓ సభ్యులకు సులభతంగా అర్థమవటమే కాకుండా ముందస్తు ఉపసంహరణను సులభతరం చేస్తుంది. నిరుద్యోగిగా మారినట్లయితే 75 శాతం బ్యాలెన్స్‌ను (యజమాని, ఉద్యోగి వాటాతో పాటు వడ్డీ) వెంటనే ఉపసంహరించుకోవచ్చు. ఒక సంవత్సరం తర్వాత మిగిలిన 25 శాతం మొత్తాన్ని కూడా ఉపసంహరించుకోవచ్చు. 55 ఏళ్ల వయస్సు, శాశ్వత వైకల్యం, పని చేయటంలో అసమర్థత, తొలగింపు, స్వచ్ఛంద పదవీ విరమణ లేదా విదేశాలకు శాశ్వతంగా వెళ్లటం వంటి కారణాలతో పదవీ విరమణ పొందినట్లయితే కూడా మొత్తం పీఎఫ్ బ్యాలెన్స్‌ను (కనీస బ్యాలెన్స్ 25 శాతంతో సహా) పూర్తిగా ఉపసంహరించుకోవచ్చు.

# నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిపేటలో దారుణం

### తల్లిదండ్రులపై కన్న కొడుకు కత్తితో దాడి

### తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు

### పోలీసుల అదుపులో కొడుకు రఘుపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** మానసిక సమస్యతో బాధపడు తున్నాడని తల్లిదండ్రులు చికిత్స చేయించాలనుకోగా ఆగ్రహించిన కొడుకు తల్లిదండ్రులపై ఒకేసారి కత్తితో దాడి చేసిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిపేటలో చోటుచేసుకుంది.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం భారతి, రవీందర్ రెడ్డి దంపతులు రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిపేటలోని ఈఐపీఎల్ అపెల అ- పార్ట్మెంట్ లో నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు రఘుపాల్ రెడ్డి ఎల్ఎల్బీ చదువు తుండగా కొంతకాలంగా మానసికరుగ్మతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు అన్నారు. అతడికి చికిత్స చేయించాలని తల్లిదండ్రులు అనుకున్నారు. దీంతో తనకు మతిస్థిమితం లేదని, వైద్యం చేయించాలని ప్రయత్నిస్తున్నారని రఘుపాల్ రెడ్డి వారిపై కోపంగా ఉన్నాడని, ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి రఘుపాల్ రెడ్డి తల్లి దండ్రులపై కత్తితో విచక్షణా రహితంగా దాడి చేయగా తల్లిదండ్రులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తాను మానసికంగా బాగానే ఉన్నా కూడా తన పేరెంట్స్ మతిస్థిమితం సరిగా లేదని వైద్యం చేయించడానికి యత్నిస్తున్నారని రఘుపాల్ రెడ్డి తెలిపాడు. ప్రస్తుతం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.o

# వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)** తెలియని వ్యక్తి రోడ్డు ప్రక్కన చలనం లేకుండా పడి ఉండగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి 9:30 గంటల సమయంలో పి సి జి.యాదగిరి, హెూంగార్డు పి. నరేష్ పెట్రోలింగ్ డ్యూటీలో ఉండగా సాయినాథ్ కాలనీ రామ్ రాజ్ కాటన్ షాప్ దగ్గరలో సాయినాథ్ కాలనీ కి వెళ్లే రోడ్డు ప్రక్కన ఒక వ్యక్తి(35) ఎలాంటి చలనం లేకుండా పడి ఉన్నాడని 100 నెంబర్ కు కాల్ రావడంతో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకొని 108 అంబులెన్స్ ద్వారా వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్లు పరీక్షించి ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లవలసిందిగా సూచించారు.దీంతో పి సి జి యాదగిరి రాత్రి పదిన్నర గంటల సమయంలో ఉస్మానియా ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు, ఆ వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం ఉదయం 12:16 నిమిషాలకు మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడు మెరూన్ కలర్ షర్టు, బ్లూ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, పిసి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై గిరీష్ కుమార్ తెలిపారు.మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన తెలిపారు.



## పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్ ఆర్డర్ ను రద్దు చేయాలని

### గ్రామస్తులు సూపరింటెండెంట్ కి వినతి పత్రం అందజేశారు



**బషీరాబాద్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి** మా గ్రామపంచాయతీ సెక్రటరీ డిప్యూటేషన్ ఆర్డర్ కాపీని రద్దు చేయాలని క్యాద్గిరా,గంగ్వార్ గ్రామస్తులు కలిసి సూపరింటెండెంట్ కి వినతి పత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం క్యాద్గిర, గంగ్వార్ గ్రామపంచాయతీ కార్యదర్శి శృతి రెండు గ్రామపంచాయతీలకు 2024 సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నారు. రెండు పంచాయతీలకు ఊరుకు ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం చేయడం. గ్రామాల అభివృద్ధికై ప్రభుత్వం నుంచి నిధులు రాకున్నా కూడా తన సొంత డబ్బులు పెట్టి గ్రామ అభివృద్ధిలకు ఎంతో తోడ్పడుతుందని, కార్యదర్శి శృతిని వేరే గ్రామ పంచాయతీకి పంపిస్తే మా గ్రామ అభివృద్ధి వెనుక పడుతుందని గ్రామస్తులు గ్రామ కార్యదర్శి శృతిని మా గ్రామ పంచాయతీ నుండి వేరే గ్రామపంచాయతీకి డిప్యూటేషన్ ఆర్డర్ కాపీని రద్దు చేయాలని క్యాద్గిర గంగ్వార్ రెండు గ్రామపంచాయతీ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు కలిసి గురువారం రోజు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సూపరిండెంట్ విజయ్ కుమారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. క్యాద్గిర గంగ్వార్ గ్రామపంచాయతీలకు గ్రామ సెక్రెటరీ శృతినే కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి శ్రీనివాస్, నాగప్ప, జిఎం రెడ్డి, భీమప్ప, రెండు గ్రామపంచాయతీ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమంగ మట్టితవ్వకాలు

**-మైనింగ్ శాఖ ఎలా అనుమతులు ఇస్తుందని ప్రశ్నించిన బిజెపి**

**-కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన బిజెపి నాయకుడు రమేష్ కుమార్**



**తాండూరు అక్టోబర్ 16 ప్రజా జ్యోతి: –** ప్రభుత్వ అనుమతులు లేకుండానే అక్రమంగ మట్టి తవ్వకాలు ఎలా జరుపుతారని సంబంధిత కాంట్రాక్టర్ పై బీజేపీ రాష్ట్ర నాయకుడు యు రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు జీవనోపాధి కోసం కేటాయించిన భూమిలో కొందరు వ్యక్తులు మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు పొందామని తప్పుడు పత్రాలు చూపించి మట్టి తవ్వకాలు జరుపుతున్నారని చెప్పారు. 50 ఏళ్ల క్రితం పేదలకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమిలో ఏ విధమైన అనుమతులు పొందకుండా ఎలా తవ్వకాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్ట ర్కు తెలియజేస్తానని బిజెపి రాష్ట్ర నాయకుడు రమేష్ కుమార్ జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి మట్టితో కల విషయాన్ని వివరించారు. ఓవైపు అనుమతులు పొందకుండానే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల్లో సంపాదిస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. తాండూరు బైపాస్ మధ్యన సొరంగం వలే 30 అడుగుల ఎత్తు మట్టి తవ్వకాలు చేపట్టేందుకు భారీ యంత్రాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఉన్నతాధికారు స్పందించకపోతే రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తాండూరు పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, పలుకు రైతులు,యువ నాయకులు పాల్గొన్నారు.


## డాక్టర్ అబ్దుల్ కలాం బెస్ట్ అవార్డు అందుకున్న డీవి నరేష్ రాజ్ ముదిరాజ్:



**కోడంగల్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ :** డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న నవీన ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ డివి నరేష్ రాజ్ . లీడ్ ఇండియా ఫౌండేషన్ వారు మాజీరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో డాక్టర్ డి వి నరేష్ రాజ్ డి ఆర్ డి ఓ చైర్మన్ సతీష్ కుమార్, లీడ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన ఆచార్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, చేతుల మీదుగా డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఇట్టి కార్యక్రమం వివి ధ పాఠశాల కరస్పాండేన్స్ , ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నవీన ఆదర్శ ప్లే అండ్ హైస్కూల్ కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుని, విద్యార్థులు తల్లిదండ్రులు , స్నేహితులు, తదితరులు ప్రిన్సిపాల్ డీవీ నరేష్ రాజ్ ముదిరాజ్ కు శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఆహారం దేవత ఒక్కమెతుకే జీవనాధారం

### నీకు అధికమయ్యే ఆహారం అవతల ఆకలికి ఆశ్రయం కావచ్చు



**నాగారం అక్టోబర్ 16 ప్రజాజ్యోతి** నేడు ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార ప్రాముఖ్యత దాని విలువ వృథా నివారణపై అవగాహన కల్పించే ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న మహనీయుల మాట మన సంస్కృతిలో ఆహారం పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ ఆధునిక జీవనశైలిలో ఆ విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. కమ్మని భోజనం చెత్తబుట్టల్లో పడిపోతున్న ఈ దృశ్యం మన మనస్సాక్షిని మెలకువ పరచాలి. కోట్లమంది ప్రజలు ఆకలితో అల్లాడుతున్న దేశంలో ఒక్క మెతుకైనా వృథా కావడం నైతిక నేరమే. ఇటీవలి అధ్యయనాల ప్రకారం భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న ఆహారంలో సుమారు మూడవ వంతు వృథా అవుతోంది. వివాహాలు విందులు హొటళ్లలో వృథా అవుతున్న ఆహారం వల్ల ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల విలువ గల ధాన్యం వ్యర్థమవుతోంది. మనలో ప్రతివ్యక్తి తినగలిగినంత మాత్రమే ప్లేట్‌లో పెట్టుకోవాలి మిగిలిన ఆహారాన్ని అవసరమైన వారికి పంచడం మన మానవతా ధర్మం. ఒకప్పుడు మన పూర్వీకులు ప్రధానంగా పప్పులు సజ్జలు జొన్నలు రాగులు వంటి ముతక ధాన్యాలను భుజించేవారు. ఇవి ఆరోగ్యానికి శ్రేయస్కరమై శక్తినిచ్చే ఆహారపదార్థాలు. కానీ నేడు ప్రజలు సన్నబియ్యానికి అలవాటు పడ్డారు. పప్పు ధాన్యాల వినియోగం తగ్గిపోవడం వల్ల పోషకాహార లోపం పెరుగుతోంది. వంటనూనెలు పాలు పాల ఉత్పత్తులు పండ్లు కూరగాయలు చేపలు గుడ్లు మాంసాలు వంటి పదార్థాలు ఆహారంలో భాగమైనా వాటి సమతౌల్యం కోల్పోతే శరీరానికి హాని కలుగుతుంది. ఆహార భద్రత అనేది కేవలం తినే ఆహారంపైనే కాదు ఉత్పత్తి నుంచి వినియోగం వరకు ప్రతి దశలో జాగ్రత్త అవసరం. రైతు కష్టం చెమట చుక్కలతో పండిన అన్నం ఒక్క గింజ కూడా వృథా కాకూడదు. మన భోజనపు అలవాట్లే దేశ ఆహార విధానాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఆకలికి తగినంత ప్లేట్‌లో పెట్టుకోండి ఆహారం వృథా చేయకండి అనే నినాదం ప్రతివారి జీవితంలో మార్గదర్శకంగా మారాలి. ఆహారాన్ని దైవస్వరూపంగా భావించే భారతీయ సంస్కృతికి ఇది ఒక జాగరణ పిలుపు. మన పిల్లలకు ఆహార విలువను పంట ఉత్పత్తి కష్టాన్ని ఆహార వృథా దుష్పరిణామాలను వివరించడం అవసరం. పాఠశాలల్లో కళాశాలల్లో కుటుంబాల్లో ఆహార సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రపంచ ఆహార దినోత్సవం అనేది కేవలం ఒక రోజు కాదు అది మన భవిష్యత్తును కాపాడే ఆలోచనా దిశ. మన తిను బండారాన్ని నియంత్రించడం ద్వారా మనం ఆకలితో ఉన్న వారిని సాయం చేయగలం. ఆహారాన్ని వృథా చేయ కపోవడం అంటే మన మానవతా బంధాన్ని నిలబెట్టుకోవడం. నీకు అధికమయ్యే ఆహారం అవతల ఆకలికి అవసరం కావచ్చు ఆహారం దేవత దాన్ని గౌరవించు దాన్ని కాపాడుడా.



అవనాపు శ్రీనివాసరావు
విద్యావేత్త సామాజిక కార్యకర్త

# ప్రజాస్వామ్య బద్దంగా డిసిసి ఎన్నిక

**-పార్టీ నియమాలకు లోబడి దరఖాస్తు సమర్పించాలి**

**-కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్.**



**తాండూరు అక్టోబర్ 16 ప్రజా జ్యోతి : –** వికారాబాద్ జిల్లా( డీసీసీ )జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక ప్రక్రియ నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో పాటు వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సూచనల మేరకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ లో తాండూరు పట్టణం, తాండూరు, పెద్దేముల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ పార్టీ "సంస్థాగత నిర్మాణం, జిల్లా స్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించామని చెప్పారు. అలాగే డిసిసి అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దరఖాస్తులను సమర్పించవచ్చని చెప్పారు. అనంతరం బూత్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడిన ఏఐసీసీ ఇన్‌చార్జ్ సూరజ్ సింగ్ ఠాగూర్ పార్టీని మరింతగా బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేణు గౌడ్, ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కల్వ సుజాత, టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ, టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి దార సింగ్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగప్ప,తాండూర్ ఎ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు,నాయకులు భీమయ్య, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు..



# సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఖాళీ సీట్ల భర్తీకీ దరఖాస్తులు

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025–26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వికారాబాద్ తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్త గడి (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాలు, ఆదాయం సర్టిఫికెట్ లకు సంబంధించి నకలు ప్రతులు జత పరచాలని సూచించారు.

